కథ

# బ్లాక్ బటన్

● భీశెట్టి శ్రీనివాసరావు ●

**“రాజేష్ ఈ షర్టు అందంగా కుట్టాలి!” అన్నాడు శంకర్ తాను తీసిన కొత్త షర్టు పీస్‌ను టైలర్ రాజేష్‌కిస్తూ.**

**“అలాగేనండి!” వినయంగా చెప్పాడు.**



శంకర్ ఆ వూరి ఎమ్మెల్యే కొడుకు. శంకర్ ఆగడాలకు అడ్డుండదు. ఆపే నాథుడుండడు. అడిగే వాడుండడు. అతని ఆగడాలు పెచ్చు మీరినా ఎవరం అతని మీద పోలీస్ కంప్లైంట్ ఇవ్వడానికి సాహసించలేదు.

శంకర్ తెచ్చిన ప్రతి షర్టుని రాజేష్ కుడతాడు. ఈసారి రాజేష్ తెచ్చిన షర్టును ప్రత్యేకంగా తెప్పించిన ‘బటన్స్’తో కుట్టాడు. శంకర్ ఆ షర్టు బాగా కుట్టడం చూసి సంతృప్తి చెందాడు.

“చాలా బాగా కుట్టావ్ రాజేష్ — థ్యాంక్స్” అని చెప్పాడు

★ ★ ★

“రాజేష్ మీ చెల్లెల్ని ఎవరో చంపేశారు!” అని చెప్పాడు రాజేష్‌కు తెలిసిన వ్యక్తి.

రాత్రంతా నిద్ర లేకుండా షాపులోనే ఉండి బట్టలు కుట్టిన రాజేష్‌కి తెల్లారే పిడుగులాంటి వార్త విని అదిరి పడ్డాడు.

అతను ఇంటికెళ్ళే సరికి పోలీసులు, జనం ఇంటి ముందున్నారు.

“మిస్టర్ — నువ్వేనా రాజేష్ అంటే?” ఎస్సై ప్రశ్నించాడు.

“అవునండి— నా పేరు రాజేష్” అన్నాడు.

“సారీ మిస్టర్ రాజేష్! నిన్న రాత్రి ఎవరో మీ చెల్లెల్ని దారుణంగా రేప్ చేశారు” ఈ విషయంలో నీకు ఎవరి మీదైనా అనుమానం ఉందా?” ఎస్సై అడగడంతో అతని కేం చెప్పాలో తోచలేదు.

తల మొద్దుబారిపోయింది. చిన్నప్పుడే తల్లిని తండ్రిని పోగొట్టుకున్న రాజేష్ చెల్లెల్ని తల్లిలేని లోటు లేకుండా పెంచాడు. రాత్రి తను ఇంటికి రాక పోవడం వలన ఈ ఘోరం జరిగిందని అర్థం చేసుకున్నాడు.

●●●

**ఎమ్మెల్యే తన ఇన్‌ఫ్లుయెన్స్‌తో బెయిల్ మీద శంకర్‌ని విడిపించుకు పోతాడు.**

●●●

ఏమున్నైనా అపకారం తలపెట్టని తన చెల్లెల్ని దారుణంగా రేప్ చేసిన ఆ కిరాతకుడు ఎవడు? ఎక్కడున్నా వాడ్ని వెతికి ముక్కలు ముక్కలుగా చంపాలి? ఆవేశంతో ఊగిపోయాడు.

పోలీసులు శవాన్ని పోస్టుమార్టంకు తరలిస్తుండగా అప్పుడు కనిపించింది చెల్లెలు చేతిలో బ్లాక్ బటన్.

అంతే! అతను ఉలిక్కిపడ్డాడు అది చూసి.

అది... అది... తను ప్రత్యేకంగా తెప్పించి ఎమ్మెల్యే కొడుకు శంకర్ తెచ్చిన షర్టుకు వేసి కుట్టాడు. అది ఇక్కడ — తన చెల్లిలి చేతిలో దొరకడంతో—

అతనికి జరిగింది అర్థమయ్యింది. ఆవేశంతో పిడికిళ్ళు బిగించాడు.

★ ★ ★

"సార్ ఎస్సైగారు! నేను ఎమ్మెల్యే కొడుకు శంకర్‌ని హత్య చేశాను" అన్నాడు రాజేష్ సరెండర్ అవుతూ.

"వ్వాట్!" ఆశ్చర్యపోయాడు.

"అవును సార్! నా చెల్లెల్ని దారుణంగా రేప్ చేసి చంపిన కిరాతకుడు సార్!" అన్నాడు.

"నీ చెల్లెల్ని అతనే రేప్ చేశాడనడానికి సాక్ష్యం" ఎస్సై ఆశ్చర్యంగా అడిగాడు.

"ఇదిగోనండి సార్ — ఈ బ్లాక్ బటన్ సాక్ష్యం. నా చెల్లెల్ని రేప్ చేయడానికి ముందు రోజు ఈ బ్లాక్ బటన్స్ ప్రత్యేకంగా తెప్పించి శంకర్ షర్టుకు కుట్టాను. అతను నా చెల్లెల్ని రేప్ చేస్తుండగా అతనితో పెనుగులాడినప్పుడు షర్టు బటన్ వూడి, నా చెల్లెలి చేతిలో ఉండిపోయింది. కావాలంటే అతని షర్టుని చూడండి. ఒక బటన్ ఉండదు" అన్నాడు రాజేష్.

"అయితే మాత్రం శంకర్‌ని చంపాలా? మాకు చెప్తే మేము అరెస్టు చెయ్యమా? శిక్షించడానికి న్యాయస్థానం ఉందిగా? చట్టాన్ని నీ చేతుల్లోకి తీసుకోవడం నేరం కదా?"

"ఊ అతను ఎమ్మెల్యే కొడుకు సార్! మీకు చెప్తే మీరు అతన్ని అరెస్టు చేస్తారు. ఎమ్మెల్యే తన ఇన్‌ఫ్లుయన్స్‌తో బెయిల్ మీద శంకర్‌ని విడిపించుకుపోతాడు. అందువల్ల నా చెల్లెలికి జరిగిన అన్యాయానికి న్యాయం జరుగుతుందా? జరగదు. పైగా అతను మరెందరో ఆడపిల్లల జీవితాల్ని నాశనం చేస్తాడు. అందుకే ఇదంతా జరగకూడదనే నేనే హత్య చేసాను సార్!"

రాజేష్ సమాధానం విని ఇన్‌స్పెక్టర్‌కి ఏం సమాధానం చెప్పాలో తెలీక రాజేష్‌ని అరెస్టు చేశాడు.

● ● ●



## పెద్దపాము

బొమ్మలో కనిపించే వ్యక్తుల చేతిలో ఉంది తాడో పొట్లకాయో అనుకుంటే పప్పులో కాలేసినట్లే! అది మంచి జాతికి చెందిన పాము. దీని పొడవు సుమారు 4 మీటర్లు. మలేషియాలో ఓ ఎస్టేట్ పనివాళ్ళకంట పడిన ఈ పామును వాళ్ళు చంపేశారు. అయితే దీన్ని జంతు శాస్త్రనిపుణులు చూసి ఇది అపూర్వమైన జాతికి చెందిన అరుదైన 'పాము' అని, మలేషియాలోని ఓ మ్యూజియంలో భద్రపరిచారు.

సేకరణ: "బ్రహ్మర్షి" కొత్తగూడెం

● ● ●


## అపూర్వ శక్తిగల ఉంగరం

మీరు ఇప్పుడు నిరాశ చెందకండి. శుభ ముహూర్తంలో గ్రహాణానుసారం తయారు చేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న వ్యక్తిని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయములు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగుజాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడిన వారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకుతుంది. ప్రేతాత్మలతో మాట్లాడవచ్చు. కోర్టులో గెలిచే అవకాశం ఉంది. పరీక్షలలో ఉత్తీర్ణులవ్వచ్చును. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్టగ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడుస్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ. 51/- 24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరు ప్రకారం అష్టధాతువులతో తయారు చేయబడుతుంది. చాందీవారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల 101/- తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పనిచేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగలిగినట్టయితే అట్టివారికి రూ. 1000/- నగదు రూపంలో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి. మీకే తెలుస్తుంది. ప్రత్యేక శక్తివంతమైన బంగారు ఉంగరం రూ. 275/-లు వి.పి.పి. ద్వారా తెప్పించుకునే చిరునామా. పోస్టేజి అదనం.

**SANKAT HARAN ASHRAM (S.W)**
**P.O. Maira Barith (GAYA)**